క్లుప్తంగా

ఎమ్మెల్సీ 'పెళ్లి కానుక' పంపిణీ



పెళ్లి కానుక అందజేస్తున్న సర్పంచ్ విజయ్

రామకుప్పం: మండలంలోని బల్ల గ్రామానికి చెందిన ధనుష్, జనని వివాహం సందర్భంగా చిత్తూరు ఎమ్మెల్సీ భరత్ నూతన వధూవరులను ఆశీర్వదించి రూ.10 వేలను పెళ్లి కానుకగా స్థానిక సర్పంచ్ విజయ్ థామస్ ద్వారా అందజేశారు.

సచివాలయ భవనం ప్రారంభం



గంగినాయనపల్లె సచివాలయ భవనాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ రెడ్డెప్ప

బైరెడ్డిపల్లె: సచివాలయ వ్యవస్థ దేశానికే ఆదర్శంగా నిలిచిందని ఎంపీపీ మొగసాల రెడ్డెప్ప పేర్కొన్నారు. మండలంలోని గంగినాయనపల్లెలో రూ.40 లక్షలతో నిర్మించిన సచివాలయ భవనాన్ని బుధవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. సచివాలయాల వ్యవస్థతో ప్రజలకు అందుబాటులో ఉద్యోగులు ఉన్నారని, సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నారన్నారు. జెడ్పీటీసీ ఆర్.కేశవులు, సర్పంచులు రేణుక, వెంకటేష్, రమణారెడ్డి, ఝాన్సీలక్ష్మి, వైఎస్సార్ సీపీ నాయకులు శంకర్‌రెడ్డి, బాబు, తబ్రాజ్, ఫైజుల్లా, సుధాకర్, కుమార్, కార్తీక్ పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్ జోసెఫ్ మృతి



జోసెఫ్(ఫైల్)

రామకుప్పం: మండలంలోని బల్ల పంచాయతీ మాజీ సర్పంచ్ జోసెఫ్(103) అనారోగ్యంతో బుధవారం మృతి చెందారు. బల్ల పంచాయతీకి ఆయన రెండు పర్యాయాలు సర్పంచ్‌గా పనిచేశారు. జోసెఫ్ మృతికి చిత్తూరు ఎమ్మెల్సీ భరత్, మండల వైఎస్సార్ సీపీ కన్వీనర్ విజలాపురం బాబురెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు నితిన్‌రెడ్డి, ఎంపీపీ సుబ్రమణ్యం, పార్టీ కో–కన్వీనర్ చంద్రారెడ్డి, మాజీ జెడ్పీటీసీ ఆరేళ్ల జయప్ప, సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు మురళీకృష్ణ సంతాపం వ్యక్తం చేశారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం



నగదు అందజేస్తున్న చంద్రమోహన్‌రెడ్డి

రామకుప్పం: మండలంలోని అత్తికుప్పానికి చెందిన వైఎస్సార్ సీపీ కార్యకర్త జయరామప్ప బుధవారం మృతి చెందాడు. ఇది తెలుసుకున్న చిత్తూరు ఎమ్మెల్సీ భరత్ స్థానిక వైఎస్సార్ సీపీ నేతల ద్వారా మృతుని కుటుంబానికి పార్టీ సీనియర్ నేత చంద్రమోహన్ రెడ్డి చేతుల మీదుగా రూ.10 వేల ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో వై.సుబ్బారెడ్డి, శివప్రకాష్, కుమార్ రెడ్డి, మునిగౌడ్, రఘు పాల్గొన్నారు.

కరెంటు షాక్‌తో యువకుడికి తీవ్రగాయాలు

చౌడేపల్లె: కరెంటు షాక్‌కు గురై యువకుడికి తీవ్రగాయాలైన సంఘటన బూరగపల్లె వద్ద బుధవారం చోటుచేసుకుది. స్థానికుల కథనం ..గ్రామ పరిసర ప్రాంత రైతులకు సౌకర్యార్థం 11 కేవీ విద్యుత్ లైను ఏర్పాటు చేశారు. ఓ రైతు మామిడితోట చుట్టూ పెరిగిన చెట్లకొమ్మలు 11 కేవీ వైర్లకు దగ్గరగా ఉండడంతో ముగ్గురు కూలీలు కొమ్మల తొలగింపు పనుల్లో ఉండగా, ఓ కొమ్మ విద్యుత్ తీగలకు తగిలింది. దీంతో బూరగపల్లెకు చెందిన కుమార్‌రెడ్డి కరెంటు షాక్‌కు గురయ్యాడు. సహచర కూలీలు అతడిని 108లో మదనపల్లె ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

అంగన్‌వాడీ కేంద్రాల తనిఖీ



అంగన్‌వాడీ కార్యకర్తలతో మాట్లాడుతున్న పీడీ నాగశైలజ

రొంపిచెర్ల: అంగన్‌వాడీ కేంద్రాల సేవలను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని ఐసీడీఎస్ చిత్తూరు జిల్లా పీడీ నాగశైలజ కోరారు. బుధవారం ఆమె మండలంలోని శ్రీనాథపురం కాలనీ, రొంపిచెర్ల–1 అంగన్‌వాడీ కేంద్రాలను తనిఖీ చేశారు. రికార్డులు పరిశీలించి మాట్లాడారు. మరమ్మతుల కోసం రూ.1.8 లక్షలను ప్రభుత్వం మంజూరు చేసిందని, వీటితో పనులు పూర్తి చేసి వినియోగంలోకి తేవాలని సూపర్‌వైజర్ శిరీషను ఆదేశించారు. ఎఫ్ఆర్ఎస్ యాప్, సూపర్‌విజన్ యాప్‌లు పని చేస్తున్నాయా, లేదా? అని పరిశీలించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు అలివేలు, సంపత్‌కుమారి, లావణ్య, హసీనా, లక్ష్మీదేవి తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి కల సాకారం





హాజరైన ప్రజలు, సదుం: ఆస్పత్రి భవనాల ప్రారంభోత్సవంలో మంత్రి పెద్దిరెడ్డి, ఎంపీ మిథున్‌రెడ్డి, డిప్యూటీ సీఎం నారాయణస్వామి, జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులు, తంబళ్లపల్లె ఎమ్మెల్యే ద్వారకనాథరెడ్డి తదితరులు

- 50 పడకల ఆస్పత్రి ప్రారంభోత్సవంలో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

సదుం: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వచ్చాక ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చొరవతో సదుంలో అభివృద్ధి కల సాకారమైందని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అన్నారు. బుధవారం సదుంలో 50 పడకల ఆసుపత్రి నూతన భవనాలను డిప్యూటీ సీఎం నారాయణస్వామి, ఎంపీలు మిథున్‌రెడ్డి, రెడ్డెప్పతో కలిసి మంత్రి ప్రారంభించి మాట్లాడారు. ఆసుపత్రిలో పూర్తి స్థాయిలో వైద్య సిబ్బంది, సౌకర్యాల కల్పనకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను ఆదేశించారు.

వివక్షతో ఆస్పత్రి నిర్మాణం ఆలస్యం: ఎంపీ

గతంలో రూ.10 కోట్ల విలువ చేసే స్థలాన్ని తామిచ్చినా అప్పటి ప్రభుత్వాలు వివక్ష చూపడంతో సదుంలో ఆస్పత్రి నిర్మాణానికి అనుమతులు రాలేదని ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి తెలిపారు. జగనన్న అధికారంలోకి రాగానే ఆసుపత్రి నిర్మాణానికి అనుమతి మంజూరు చేసి పాదయాత్ర హామీని నెరవేర్చారన్నారు. ఇక, ఇక్కడికే ఇతర ప్రాంతాల వారు కూడా వైద్యానికి వచ్చేలా ఆసుపత్రిని అభివృద్ధి చేస్తామని హర్షధ్వానాల మధ్య ప్రకటించారు. ఆవులపల్లెలో అతిపెద్ద రిజర్వాయర్ నిర్మిస్తుంటే కుట్రపూరితంగా టీడీపీ నాయకులు కేసులు వేసి అడ్డుకున్నారని, అవన్నీ కొలిక్కి వచ్చాయని, త్వరలోనే పనులు తిరిగి ప్రారంభమవుతాయన్నారు. వాటర్ గ్రిడ్ పనులకు సర్వే పూర్తయిందని, ఈపనులు పూర్తయితే నియోజకవర్గంలోని ప్రతి ఇంటికీ మంచి నీరు అందుతుందన్నారు.



పుంగనూరు : ప్రాంతీయ ఆసుపత్రిని ప్రారంభిస్తున్న మంత్రి పెద్దిరెడ్డి, ఎంపీ మిథున్‌రెడ్డి తదితరులు

స్టేలు తెచ్చుకోవడం చంద్రబాబు నైజం: డిప్యూటీ సీఎం

తనపై వచ్చిన ఆరోపణలు, కేసులకు, అభివృద్ధి పనులు అడ్డుకోవడానికి చంద్రబాబు స్టేలు తెచ్చుకోవడం పరిపాటని డిప్యూటీ సీఎం నారాయణస్వామి విమర్శించారు. సీఎం జగన్ రాష్ట్రంలో ప్రతి పేదవాడికి ఆరాధ్యదైవం అయ్యారని అన్నారు. పుంగనూరు నియోజకవర్గంలో పెద్దిరెడ్డి చేసిన అభివృద్ధి చూస్తుంటే తనకే ఈర్షగా ఉందని చెప్పారు. ఇంత అభివృద్ధి కారణమైన మంత్రిని వచ్చే ఎన్నికల్లో ప్రజలు లక్ష ఓట్ల మెజార్టీతో గెలిపించాలని కోరారు. అనంతరం ఆయుష్మాన్ భారత్ హెల్త్ కార్డులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఆస్పత్రి ఆవరణలో మొక్కలు నాటారు. ఎంపీ తలారి రంగయ్య, తంబళ్లపల్లె ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి, మాజీ ఎమ్మెల్యే జీవీ శ్రీనాథరెడ్డి, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి పెద్దిరెడ్డి, ఎంపీపీ ఎల్లప్ప, జెడ్పీటీసీ సోమశేఖర్‌రెడ్డి, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ కృష్ణారెడ్డి, పార్టీ నియోజకవర్గ పరిశీలకుడు జింకా చలపతి, సర్పంచ్ ఉషారాణి, ఎంపీటీసీ సభ్యుడు ఆనంద, అధికారులు పాల్గొన్నారు.

24 గంటలూ నాణ్యమైన వైద్యం: మంత్రి

పుంగనూరు: ప్రజలకు 24గంటలూ నాణ్యమైన వైద్యసేవలు అందివ్వడమే లక్ష్యంగా వైద్యులు, వైద్యసిబ్బంది సేవలందించాలని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆదేశించారు. పట్టణంలోని 50 పడకల ఆసుపత్రిని వందపడకల ఏరియా ఆసుపత్రిగా ఉన్నతీకరణ చేయడం విదితమే. బుధవారం ఈ ఆస్పత్రి నూతన భవనాలను మంత్రి, ఎంపీ పెద్దిరెడ్డి వెంకటమిథున్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ షన్మోహన్ కలసి ప్రారంభించారు. మంత్రి పెద్దిరెడ్డి మాట్లాడుతూ, ఆసుపత్రిలో ఇప్పుడు ఉన్న డాక్టర్లు, సిబ్బందికి అదనంగా మరో 50 మంది డాక్టర్లు, సిబ్బందిని నియమిస్తామన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆశీస్సులతో ఏరియా ఆసుపత్రి మంజూరైందని, ఆసుపత్రిలో మౌలిక వసతుల కల్పనకు రూ.33.50 కోట్లు విడుదల చేశారని, త్వరలోనే అన్నింటినీ పూర్తి చేస్తామన్నారు. ప్రజారోగ్యానికి కూడా తమ ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని, దీనిని గుర్తెరిగి, ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా వైద్యులు పనిచేస్తూ ప్రజల మన్ననలు పొందాలన్నారు. ఇక, పుంగనూరు మున్సిపాలిటీలో మౌలిక వసతుల కల్పనకు రూ.20 కోట్లు మంజూరైందన్నారు. అలాగే రూ.52 కోట్లతో ఎంబీటీ రోడ్డు విస్తరణ పనులు త్వరలోనే పూర్తి చేయిస్తామన్నారు.

ఆసుపత్రి అభివృద్ధికి సహకారం : కలెక్టర్

ఏరియా ఆసుపత్రి అభివృద్ధికి అవసరమైన సహకారం అందించి, రోగులకు అన్ని సేవలు అందించేలా చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ షన్మోహన్ అన్నారు. డాక్టర్లు, సిబ్బంది రోగులకు ఎలాంటి ఇబ్బందులు కలిగించకుండా మెరుగైన సేవలు అందించాలన్నారు. ఎంపీ రెడ్డెప్ప, జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులు, టీటీడీ మాజీ బోర్డు సభ్యుడు పోకల అశోక్ కుమార్, ఏపీ ఎంఎస్ఐడీటీ చైర్మన్ చంద్రశేఖర్‌రెడ్డి, ఆసుపత్రి కమిటీ చైర్మన్ డాక్టర్ శరణ్, మున్సిపల్ చైర్మన్ అలీమ్‌బాషా, కమిషనర్ నరసింహప్రసాద్, రాష్ట్ర జానపద కళల సంస్థ చైర్మన్ కొండవీటి నాగభూషణం, పీకేఎం ఉడా చైర్మన్ వెంకటరెడ్డి యాదవ్, ఎంపీపీ అక్కిసాని భాస్కర్‌రెడ్డి, జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ అమ్ము తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవం

పులిచెర్ల(కల్లూరు): పులిచెర్ల మండల కేంద్రంలో జ్యోతీరావు పూలే బాలికల గురుకుల పాఠశాల తాత్కాలిక భవనాలను, రూ 6.20 లక్షలతో నిర్మించిన మండల పరిషత్ కాంప్లెక్స్ భవనాలకు బుధవారం మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ప్రారంభోత్సవం చేసి మాట్లాడారు. చిత్తూరు జిల్లాలోనే ఎక్కడా లేనివిధంగా ఇక్కడ చక్కని భవనం నిర్మించారని కితాబిచ్చారు. మరింత అభివృద్ధి జరగాలంటే మరోసారి జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని కోరారు. ఎంపీ మిథున్‌రెడ్డి మాట్లాడుతూ, పుంగనూరు, పులిచెర్ల మీదుగా హైవే ఏర్పాటుకు కేంద్రమంత్రి నితిన్ గడ్గరీతో సీఎం మాట్లాడారని, ఆ కల కూడా త్వరలో నెరవేరుతుందన్నారు

వ్యవసాయ పనిముట్లు పంపిణీ

మండలంలో వాటర్‌షెడ్ పథకం కింద రైతులకు మంజూరైన వ్యవసాయ పనిముట్లు, పరికరాలున్న వాహనాన్ని మంత్రి, ఎంపీ జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం పనిముట్లను అధికారులు పంపిణీ చేశారు. తొలుత సీఎం సహాయనిధి చెక్కులను బాధిత కుటుంబాలకు మంత్రి అందజేశారు. తొలుత మంత్రి, ఎంపీకి ఎంపీపీ సురేంద్రనాథ రెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు మురళీధర్ తదితరులు భారీ గజమాలతో స్వాగతం పలికారు. మండల వైఎస్సార్ సీపీ కన్వీనర్ నాదముని రెడ్డి, రెడ్డీశ్వరరెడ్డి, విరూపాక్షి జయచంద్రా రెడ్డి, హేమసుందరరెడ్డి, వల్లివేడు రాజారెడ్డి, ఎస్ఎస్ రెడ్డి ప్రకాష్, సర్పంచ్ రాణెమ్మ, పోకల చంద్ర, అధికారులు పాల్గొన్నారు.



పులిచెర్ల : మండల పరిషత్ కాంప్లెక్స్ ప్రారంభోత్సవంలో మంత్రి పెద్దిరెడ్డి, ఎంపీ మిథున్‌రెడ్డి తదితరులు

పార్టీ బలోపేతానికి కృషి చేద్దాం



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ రెడ్డెప్ప

బైరెడ్డిపల్లె: వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చాక ప్రజలకు చేకూరిన ప్రయోజనాలను వివరిస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని రాజంపేట ఎన్నికల పరిశీలకులు బైరెడ్డిపల్లె క్రిష్ణమూర్తి, ఎంపీపీ మొగసాల రెడ్డెప్ప పిలుపునిచ్చారు. బైరెడ్డిపల్లెలో బుధవారం గృహసారథులు, సచివాలయ కన్వీనర్లకు సమావేశం నిర్వహించి వారు మాట్లాడారు. ప్రభుత్వ పథకాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లి అవగాహన కల్పించాలన్నారు. టీడీపీ హయాంలో ప్రజలకు పథకాలు సక్రమంగా అందేవి కావని, ప్రస్తుతం వలంటీర్లు, సచివాలయ సిబ్బంది ఇళ్ల ముంగిటే అన్నీ దరి చేరుస్తున్నారని చెప్పాలన్నారు. రాబోవు ఎన్నికల్లో వైఎస్సార్ సీపీకి ప్రజలు మరోసారి అండగా నిలిచేలా చూడాలన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ కేశవులు, వైస్ ఎంపీపీ నారాయణస్వామి, రూప, మండల సచివాలయ కన్వీనర్ కార్తీక్, సర్పంచులు వెంకటేష్, నారాయణరెడ్డి, బాలక్రిష్ణగౌడు, రవిచంద్ర, రమణారెడ్డి, చంద్రమౌళి, ఎంపీటీసీలు అభినవ్, నాగరాజు, జగదీష్, వైఎస్సార్ సీపీ నేతలు తబ్రాజ్, ఫైజుల్లా, శ్రీనివాసులురెడ్డి, జయకుమార్‌రెడ్డి, నాగభూషణంరెడ్డి, కేశవులు తదితరులు పాల్గొన్నారు.

సబ్సిడీ ఉలవలు పంపిణీ



సబ్సిడీ ఉలవలను పంపిణీ చేస్తున్న జెడ్పీటీసీ రెడ్డీశ్వర్ రెడ్డి

రొంపిచెర్ల: ప్రభుత్వం రైతులకు ఇస్తున్న సబ్సిడీ ఉలవలను సద్వినియోగం చేసుకోవాలని జెడ్పీటీసీ రెడ్డీశ్వర్ రెడ్డి అన్నారు. బుధవారం మోటుమల్లెల రైతుభరోసా కేంద్రంలో 90మంది రైతులకు సబ్సిడీ ఉలవలను పంపిణీ చేసి జెడ్పీటీసీ సభ్యుడు మాట్లాడారు. వేరుశనగ పంట సాగు చేయని రైతులు ఉలవలు సాగు చేయాలని, ఉలవలను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ విజయశేఖర్, సర్పంచ్ జీవలత, రైతు భరోసా కేంద్రం ఇన్‌చార్జి శ్రావణి, వైఎస్సార్‌సీపీ నాయకులు శ్రీనాధనాయుడు తదితరులు పాల్గొన్నారు.

జగనన్న ఇంటి పునాదుల తొలగింపు

పలమనేరు: తమకు ప్రభుత్వం కేటాయించిన స్థలాల్లో జగనన్న ఇళ్ల నిర్మాణానికి పూనుకుంటే రెవెన్యూ అధికారులు తమకు నోటీసు ఇవ్వకుండా ఇంటి పునాదులను జేసీబీతో ధ్వంసం చేశారని మండలంలోని టి.వడ్డూరుకు చెందిన కొందరు బాధితులు బుధవారం విలేకరులకు తెలిపారు. గ్రామ సమీపంలోని రోడ్డు పోరంబోకు స్థలంలో ఓ వికలాంగునికి ఒక దుకాణాన్ని సర్పంచ్ సహకారంతో ఏర్పాటు చేశారన్నారు. దీనిపై అధికారులకు ఫిర్యాదులు అందడంతో నిబంధనలకు విరుద్ధంగా ఆ దుకాణాన్ని ఏర్పాటు చేశారంటూ అధికారులు తొలగించారన్నారు. అయితే దాని పక్కనే ఉన్న జగనన్న కాలనీలోనూ ఇంటి నిర్మాణాలను తొలగించారని, తమకు న్యాయం చేయాలని పార్వతి తదితర బాధితులు తెలిపారు. దీనిపై డీటీ సూర్యప్రకాష్ నాయక్‌ను వివరణ కోరగా.. తాము కేటాయించిన ఇంటి స్థలాల్లోనే కాకుండా పక్కనే ఉన్న పట్టాభూమిలోకి కొన్ని అడుగుల వరకు ఇంటి పునాదులు వేయడంతో తాము వాటిని తొలగించామన్నారు.

సచివాలయ వ్యవస్థ దేశానికి ఆదర్శం

- జవాబుదారీతనంతో పనిచేయండి
- అధికారులు, ఉద్యోగులకు ఎమ్మెల్సీ భరత్ హితవు



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ భరత్

కుప్పం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సచివాలయ వ్యవస్థ దేశానికి ఆదర్శమని, అధికారులు, ఉద్యోగులు విధులకు సక్రమంగా వెళ్లక ఆ వ్యవస్థపై విమర్శలకు తావివ్వరాదని ఎమ్మెల్సీ భరత్ అన్నారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ అశ్విని అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ మాట్లాడారు. మండలంలోని సచివాలయాలకు వీఆర్‌ఓలు, పంచాయతీ కార్యదర్శులు సక్రమంగా రావడం లేదని, అలాగే సచివాలయ సిబ్బంది కూడా విధుల్లో నిర్లక్ష్యం వహిస్తున్నారనే ఫిర్యాదులు వస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. కొందరి తీరు వల్ల వ్యవస్థకు, ప్రభుత్వానికి అప్రతిష్ఠ రావడం సరికాదని, ఇకనైనా తీరు మార్చుకుని జవాబుదారీతనంతో పనిచేయాలని హితవు పలికారు. లేనిపక్షంలో ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ఇదలా ఉంచితే, మండలంలో హౌసింగ్ నిర్మాణాలు వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. అటవీ ప్రాంతంలో కొన్నిచోట్ల దేవాలయాలకు రోడ్డు సమస్య ఉంటోందని, దీనిపై దృష్టి పెట్టాలని అటవీశాఖ అధికారులకు సూచించారు. ప్రస్తుతం కుప్పం ప్రాంతంలో ప్రబలుతున్న కంటి జబ్బులకు వంద పడకల ఆస్పత్రిలో ఉచితంగా డ్రాప్స్ అందిస్తున్నట్లు సూపరింటెండెంట్ విజయకుమారి తెలిపారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ శరవణ, ఎంపీడీపీ ఖాదర్ బాషా, తహసీల్దార్ పార్వతమ్మ, వివిధ శాఖల అధికారులు, మండల కన్వీనర్ మురుగేష్ తదితరులు పాల్గొన్నారు.

'మేరా మట్టి–మేరా దేశ్' ర్యాలీ



పుంగనూరు: ర్యాలీ నిర్వహిస్తున్న భాస్కర్‌రెడ్డి, వెంకటరెడ్డి యాదవ్,



పలమనేరులో...

పుంగనూరు: వందేమాతరం....భారత్‌మాతాకి జై...అంటూ 'మేరా మట్టి–మేరా దేశ్'ర్యాలీ కార్యక్రమాన్ని పట్టణంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఎంపీపీ అక్కిసాని భాస్కర్‌రెడ్డి, పీకేఎం ఉడా చైర్మన్ వెంకటరెడ్డి యాదవ్, బోయకొండ చైర్మన్ నాగరాజారెడ్డి, కలికిరి 53వ బెటాలియన్ కమాండెంట్ అమీత్, వైవి.రెడ్డి , చిత్తూరు నెహ్రూ యువకేంద్రం వలంటీర్లు శంకర్, హరీష్ ఆధ్వర్యంలో సైనికులు ఆజాదీకా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా జాతీయ పతాకాలు, మట్టికుండలు పట్టుకుని పురవీధుల్లో ర్యాలీ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ నారాయణ, తహసీల్దార్ సీతారామన్, మాజీ ఎంపీపీ నరసింహులు, సచివాలయాల కన్వీనర్ కొత్తపల్లె చెంగారెడ్డి, పలువురు ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

పలమనేరులో..

పలమనేరు: ఆజాదీకా అమృత్ మహోత్సవాల్లో భాగంగా బుధవారం పట్టణంలో నాభూమి, నాదేశం, వీరులకు వందనం నియోజకవర్గ స్థాయి ర్యాలీని ఘనంగా నిర్వహించారు. నియోజకవర్గంలోని అన్ని పంచాయతీల్లో సేకరించిన మట్టిని కలశాలలో మోసుకొస్తూ ఈ ర్యాలీ చేశారు. ఎంపీడీఓ విద్యాసాగర్ మాట్లాడుతూ, దేశం కోసం ప్రాణత్యాగాలు చేసిన వారిని స్మరించేందుకు ఈ కార్యక్రమం నిర్వహించినట్టు చెప్పారు. అనంతరం పంచ్‌ప్రాణ్ ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, నియోజకవర్గంలోని ఎంపీడీఓలు, తహసీల్దార్లు, ఉపాధి హామీ సిబ్బంది, డ్వాక్రా మహిళలు, సచివాలయాల సిబ్బంది పాల్గొన్నారు.

20న బోయకొండలో మంత్రి పర్యటన

పుంగనూరు: మంత్రి డాక్టర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఈనెల 20న బోయకొండ ఆలయం వద్ద పర్యటన నేపథ్యంలో బుధవారం ఆలయ చైర్మన్ నాగరాజారెడ్డి , ఎంపీపీ అక్కిసాని భాస్కర్‌రెడ్డి, పీకేఎం ఉడా చైర్మన్ వెంకటరెడ్డి యాదవ్ ఆధ్వర్యంలో సభ ఏర్పాట్లపై సమావేశం నిర్వహించారు. మాజీ ఎంపీపీ నరసింహులు, సచివాలయాల కన్వీనర్ కొత్తపల్లె చెంగారెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు జయరామిరెడ్డి, రామకృష్ణారెడ్డి, శంకరప్ప, నంజుండప్ప, రాజశేఖర్‌రెడ్డి, గురివిరెడ్డి, ప్రశాంత్, వినయ్ పాల్గొన్నారు.

అమ్మవార్లకు ప్రత్యేక అలంకారాలు



పుంగనూరులో.. పలమనేరులో.. మేలుమాయిక్రాస్‌లో.. వీ.కోటలో.. పెద్దపంజాణిలో

పుంగనూరు: నవరాత్రి ఉత్సవాలలో భాగంగా బుధవారం 4వ పట్టణంలోని పలు ఆలయాల్లో అమ్మవార్లను ప్రత్యేకంగా అలంకరించి విశేష పూజలు చేశారు. శ్రీకళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలో శ్రీ అష్టలక్ష్మి అమ్మవారికి, శ్రీభోగనంజుండేశ్వరస్వామి ఆలయంలో పార్వతిదేవిని మహాలక్ష్మీ అలంకారంలో, శ్రీవిరూపాక్షి మారెమ్మను దూదితో అలంకరించి పూజలు చేశారు. నాగపాళ్యంలోని మార్వాడీలు అమ్మవారిని దుర్గాదేవి రూపంలో తీర్చిదిద్ది నవరాత్రి ఉత్సవాలు నిర్వహించారు. చాముండేశ్వరి ఆలయంలో అమ్మవారిని, వాసవీ కన్యకా పరమేశ్వరిదేవిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేశారు.

మహాచండిగా గంగమ్మ

పలమనేరు: దసరా ఉత్సవాల్లో భాగంగా మండలంలో నక్కపల్లెలోని బోయకొండ గంగమ్మ ఆలయంలో బుధవారం అమ్మవారు మహాచండిగా భక్తులకు దర్శనమిచ్చారు. అలాగే, పట్టణంలోని బసవేశ్వరస్వామి ఆలయంలో అమ్మవారు మహాలక్ష్మిగా భక్తులకు కనువిందు చేశారు. పూజలకు హాజరైన భక్తులకు నిర్వాహకులు తీర్థప్రసాదాలను అందజేశారు.

ధాన్యలక్ష్మి అవతారంలో మలాలమ్మ

గంగవరం: మండలంలో మేలుమాయి క్రాస్‌లోని మలాలమ్మ ధాన్యలక్ష్మీదేవి అవతారంలో భక్తులను కటాక్షించారు. భక్తులు పెద్ద సంఖ్యలో మొక్కులు చెల్లించారు. జెడ్పీటీసీ సభ్యురాలు పార్వతి అన్నదానం చేశారు.

శ్రీ మహాలక్ష్మిదేవిగా దుర్గమ్మ

పెద్దపంజాణి: మండలంలోని శంకర్రాయలపేట దొరచెరువు కట్టపై ఉన్న దుర్గమ్మ ఆలయంలో నిర్వహిస్తున్న దసరా ఉత్సవాల్లో బుధవారం అమ్మవారు శ్రీ మహాలక్ష్మిదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారికి అర్చకులు నాగరాజ గురుకుల్ అధ్వర్యంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అరగొండ రోహిణి, నరేష్, చంద్రకుమార్, ఉమారాణి, రాధిక, మధుసూదన్ తదితరులు ఉభయదారులుగా వ్యవహరించారు.



వి.కోట : శఠగోపం ఇస్తున్న దాతలు



బైరెడ్డిపల్లె: అమ్మవారిని దర్శించుకుంటున్న భక్తులు

అన్నపూర్ణేశ్వరి అలంకరణలో వాసవీమాత

బైరెడ్డిపల్లె: శరవన్న రాత్రి ఉత్సవాల్లో భాగంగా బుధవారం శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయంలో అమ్మవారు అన్నపూర్ణేశ్వరి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు.అలాగే బాటగంగమ్మ ఆలయం, శ్రీ సల్లాపురెమ్మ ఆలయంలో అమ్మవారు లలితా త్రిపుర సుందరిగా భక్తులను కటాక్షించారు.

అన్నపూర్ణదేవిగా దుర్గాదేవి

వి.కోట: స్థానిక దుర్గానగర్‌లోని దుర్గామాత ఆలయంలో బుధవారం అమ్మవారు అన్నపూర్ణదేవిగా భక్తులను అనుగ్రహించారు. సాయంత్రం అమ్మవారికి ఉయ్యాలసేవ నిర్వహించారు. అలాగే పట్టణ నడిబొడ్డులోని వాసవీ మాత అన్నపూర్ణదేవిగా కటాక్షించారు.

శఠగోపం సమర్పణ

పట్టణానికి చెందిన లేట్ రెడ్డెప్పనాయడు కటుంబ సభ్యులు ఆయన జ్ఞాపకార్థం దుర్గా మాత ఆలయానికి రూ 50వేల విలువ చేసే వెండి శఠగోపాన్ని సమర్పించారు.

'ఆరోగ్య సురక్ష'కు స్పందన



బైరెడ్డిపల్లె: గంగినాయనపల్లెలో...,





గంగవరం : కీలపల్లెలో రోగులను పరీక్షిస్తున్న డాక్టర్లు



పెద్దపంజాణి : రోగులను పరీక్షిస్తున్న వైద్యాధికారి నందిని

- గంగినాయనపల్లెలో 214 మందికి వైద్య పరీక్షలు

బైరెడ్డిపల్లె: మండలంలోని గంగినాయనపల్లె సచివాలయ పరిధిలో బుధవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరంలో 214 మంది రోగులకు వైద్యాధికారులు విజయ్‌చంద్ర, చాందిని, పద్మావతి, గౌతమ్ వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. ఎంపీపీ మొగసాల రెడ్డెప్ప, జెడ్పీటీసీ ఆర్.కేశవులు, ఎంపీడీఓ రాజేంద్రబాలాజీ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

కీలపల్లెలో 301మందికి..

గంగవరం: మండలంలోని కీలపల్లెలో బుధవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరంలో మొత్తం 301 మందికి వైద్యాధికారులు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. 23మందిని కళ్లద్దాలకు, 13మందిని ఆరోగ్యశ్రీకి ఎంపిక చేశారు. వైద్యాధికారి మల్లికార్జున్‌రెడ్డి, ఎంపీడీఓ మధుసూదన్‌రెడ్డి, సర్పంచ్ రెడ్డెప్పరెడ్డి, సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు గిరిరాజారెడ్డి, ఎంపీటీసీ నాగేంద్ర, నాయకులు చంద్రప్ప, సచివాలయ ఉద్యోగులు, వైద్య సిబ్బంది, గ్రామ వలంటీర్లు, పాల్గొన్నారు.

వీరప్పల్లెలో 172 మందికి..

పెద్దపంజాణి: మండలంలోని వీరప్పల్లె ఎంపీయూపీ పాఠశాలలో బుధవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరంలో 172 మందికి వైద్యాధికారులు సంజయ్ సన్ని, దినకర్‌రెడ్డి, మురళీకృష్ణ, నందిని వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. అంగన్‌వాడీ కార్యకర్తలు ప్రజలకు అవగాహన నిమిత్తం ఏర్పాటు చేసిన పౌష్టికాహార స్టాళ్లను అధికారులు పరిశీలించారు. సర్పంచ్ పార్వతమ్మ, ఎంపీటీసీ సభ్యులు సుబ్రమణ్యం, తహసీల్దార్ లోకేశ్వరరావు, ఈఓపీఆర్‌ఆర్డీ శారదాదేవి, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ శారద, పీఎస్ రిజ్వానా, వైఎస్సార్‌సీపీ నాయకులు రాజారెడ్డి, ఎంఆర్సీ సుధాకర్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

గుడిసెబండలో 261మందికి..

పుంగనూరు: మండలంలోని గుడిసెబండలో బుధవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరంలో డాక్టర్ సల్మా ఆధ్వర్యంలో వైద్యులు సృజన, తేజశ్విని, కిరణ్మయి, వైద్య సిబ్బంది మొత్తం 261 మందికి వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. అవసరమైన వారికి మెరుగైన వైద్య కోసం ఆరోగ్యశ్రీ పథకం కింద రెఫర్ చేస్తున్నట్టు చెప్పారు.